క్లుప్తంగా

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

వేంసూరు: కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీపీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మర్లపాడు కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మందపాటి వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు ప్రారంభించిందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల పంచాయతీ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

తల్లాడ: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పంచాయతీ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2023–24 సంవత్సరానికి గాను యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క అధికారి ఈ ప్లాన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, పీఆర్ ఏఈ అశోక్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీఓ సీహెచ్.కోటయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కోటారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్ట్ గర్హనీయం



మాట్లాడుతున్న టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారావు

సత్తుపల్లిటౌన్: టీఎస్ పీఎస్సీ నిర్వహించిన అన్ని పరీక్షలు రద్దు చేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ చేస్తున్న నిరాహారదీక్షను భగ్నం చేసి అరెస్ట్ చేయటం హేయమైన చర్య అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు అన్నారు. సత్తుపల్లిలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును తక్షణమే సీబీసీఐడీకి అప్పగించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్‌కే.ఫక్రుద్దీన్, సంజయ్‌చౌహాన్, వేణు, యేసుబాబు పాల్గొన్నారు.

బీజేపీ విజయోత్సవ సంబురాలు



సంబురాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు

సత్తుపల్లి: హైదరాబాద్, రంగారెడ్డి, పాలమూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు, ఆచంట నాగస్వామి, సుదర్శన్‌మిశ్రా, నాయుడు రాఘవరావు, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, సుభాని, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కల్లూరు రూరల్: లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కల్లూరు మండలం హనుమతండాలో చలో కల్లూరు పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కృష్ణానాయక్, జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్, సతీష్‌నాయక్, నందానాయక్, నాగరాజు నాయక్, వీరూనాయక్, అఖీల్ నాయక్, వంశీ నాయక్, భద్రూనాయక్, రమేష్ నాయక్, బాలు నాయక్, శరత్ నాయక్, బుక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వర్షార్పణం..

- కల్లాల్లో తడిసిన మిర్చి, నెలకొరిగిన మొక్కజొన్న
- ఇళ్లలోకి చేరిన వరదనీరు
- ఆందోళన చెందుతున్న రైతులు

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలకు అపార నష్టం జరిగింది. అన్ని మండలాల్లో చాలా వరకు మిర్చిని అధికంగా సాగు చేశారు. అకాల వర్షంతో కల్లాల్లో పోసిన మిర్చి తడిసిపోయింది. దీంతో పాటుగా మొక్కజొన్న, పెసర, మినుము పంటలు కూడా వేశారు. చేతికొచ్చిన పంటలు ఆగమాగం కావడంతో రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. శుక్రవారం సాయంత్రం వర్షం కొద్దిగా తెరపి ఇవ్వడంతో తడిసిన మిర్చిని రైతులు కల్లాల్లో అరబెడుతున్నారు. అంతేకాకుండా పలు చోట్ల రోడ్ల మీద చెట్లు కూలి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పలుచోట్ల వరదనీరు ఇళ్లలోకి చేరాయి. మామిడి పిందెలు, కాయలు పూర్తిగా నేల రాలాయి. మామిడి చెట్లు సైతం నేలకొరగడం విశేషం. – సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: వర్షానికి నేలకొరిగిన మొక్క జొన్న పంట



మధిర: తడిసిన మిర్చిని ఆరబోస్తున్న రైతు



ఏన్కూరు: రేపల్లెవాడలో ఇంట్లోకి చేరిన వరదనీరు

పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి



లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్: పనిచేసే ప్రభుత్వాన్ని దీవిస్తే.. ఇంకా కష్టపడి పనిచేస్తామని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పట్టణంలోని మాధురి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జీఓ నంబర్ 58, 59 లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికైన విమర్శలు చేయటం చాలా తేలికని.. అభివృద్ధి చేయటమే కష్టమన్నారు. నిరుపేదలకు రూపాయి ఖర్చులేకుండా భూమిపై హక్కు కల్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి మరోసారి ఓటు వేసి గెలిపించాలన్నారు. పట్టణాలపై దృష్టిపెట్టి అనేక మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ తోట సుజలారాణి, ఎంపీడీఓ సుభాషిణి, తహసీల్దార్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కూసంపూడి రామారావు, వనమా వాసు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మట్టా ప్రసాద్, మందపాటి ముత్తారెడ్డి, ఎస్‌కె రఫీ, గ్రాండ్ మౌలాలీ, కంటే నాగలక్ష్మి, ఎస్‌కె చాంద్‌పాషా, నర్సింహారావు పాల్గొన్నారు.

బీజేపీ వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలి



ముదిగొండ: మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు



పెనుబల్లి: జన చైతన్య వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

ముదిగొండ/ఎర్రుపాలెం/పెనుబల్లి/కారేపల్లి: బీజేపీ మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు. సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగేశ్వరరావులు కోరారు. ముదిగొండలో కందుల బాస్కర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ నెల 24న ముదిగొండలో జరిగే జనచైతన్య యాత్ర జరుగు బహిరంగ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాచైతన్య యాత్ర వాల్ పోస్టర్లను సీపీఎం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణాలో బీజేపీని అడ్డుకునే శక్తి ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. ఈ నెల 17 నుంచి 29 వరకు చేపట్టే ఈ యాత్రను విజయవంతం చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలల్లో సీపీఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, మండల కార్యదర్శి పురుషోత్తం, నాయకులు నాగేశ్వరరావు, కల్యాణ్, ఉపేందర్, తిరుపతి, వెంకన్న, అంజయ్య, భద్రయ్య, రాంబాబు, నాగరాజు, సీపీఎం మండల కమిటీ సభ్యుడు చలమాల నరసింహారావు, బాబు, అరుణ్ ప్రతాప్, ప్రసాద్, బాజీ, నాగేశ్వరరావు, శివ, కృష్ణ, సత్యనారాయణ, కోటేశ్వరరావు, హనుమంతరావు, జోగయ్య, సంజీవరావు, నాగుల్‌మీరా, వెంకటేశ్వర్లు, జానీ, సురేష్, బసవయ్య, నరేంద్ర, సీతారాములు, సీఐటీయూ నాయకులు కేలోతు రవి, జీపీ వర్కర్ల సంఘం నాయకులు కొమరయ్య, తిరపయ్య, గౌతమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి



ఏన్కూరు: ఆర్టీసీ కార్గోసేవలను ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు

కల్లూరు: ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మధిర డిపో మేనేజర్ ఎస్.దేవదానం కోరారు. కల్లూరులో శుక్రవారం 'ప్రజల వద్దకు ఆర్టీసీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చాలా ప్రమాదకరమని, ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితంగా, సుఖవంతంగా ఉంటుందన్నారు. ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించాలన్నారు. టీఎస్ ఆర్టీసీ వారు తమ బస్సులలో 10వ తరగతి వరకు ఆడపిల్లలకు, 12 సంవత్సరాలలోపు మగ పిల్లలకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. నెలవారీ టిక్కెట్లు కూడా ఇస్తున్నామన్నారు. వివాహ శుభకార్యాలకు, విహార యాత్రలకు బస్సులను బుక్ చేసుకుంటే 10 శాతం రాయితీ జూన్ నెల వరకు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది కేవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్గో సేవలు ఉపయోగించుకోండి..

ఏన్కూరు: ఆర్టీసీ కార్గో సేవలను ఉపయోగించుకోవాలని కొత్తగూడెం ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వర్లు కోరారు. మండల కేంద్రంలో ఆర్టీసీ ద్వారా ఏర్పాటు చేసిన కార్గోసెంటర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్గోసేవలు ఉపయోగించుకోవడం వలన రవాణా చార్జీలు తక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది బీఎస్.రాణి, బి.హనుమ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తల్లాడ: తల్లాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ రవీంద్రరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారని తెలిపారు. మండలంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశానికి మండల పరిషత్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

కల్లూరు: నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యపై ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అసత్య ఆరోపణలు మానుకోవాలని బీఆర్‌ఎస్ మండల ఎస్సీ సెల్ విభాగం నాయకులు హెచ్చరించారు. కల్లూరులో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు కొరకొప్పు ప్రసాద్, నందిగామ ప్రసాద్, మేకల కృష్ణ, ఉబ్బన వెంకటరత్నం, సింగిశాల ప్రసాద్‌లు మాట్లాడారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యేపై పిడమర్తి రవి చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్లు, సామేలు, పుల్లారావు, మోహన్‌రావు, న్యాయవాది రత్నాకర్, పురుషోత్తమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌కే ఫౌండేషన్ వార్షికోత్సవం



మాట్లాడుతున్న కరాటే ఛాంపియన్ సింధు తపస్విని

మధిర: మధిరకు చెందిన ఆర్‌కే ఫౌండేషన్ రెస్క్యూ టీం అనాథాశ్రమం రెండో వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీవీ, సినీ నటుడు అప్పారావు, కరాటే ఛాంపియన్ సింధు తపస్విని, డాక్టర్ కోట రాంబాబు ముఖ్యఅతిథులుగా మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురికి అవార్డులు అందించారు. కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకురాలు దోర్నాల జ్యోతితో పాటు శ్రీనివాసరావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారాన్ని పెంచాలి

చింతకాని: జాతీయ రహదారి నిర్మాణానికి విలువైన భూములు కోల్పోతున్న తమకు నష్ట పరిహారాన్ని పెంచాలని బాధిత రైతులు ఆర్డీఓ రవీంద్రనాథ్‌కు వినతి పత్రాన్ని అందించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాలకు చెందిన రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. నాగపూర్ నుంచి అమరావతి వరకు నిర్మించనున్న జాతీయ రహదారికి అవసరమైన భూసేకరణపై రైతులకు అవగాహన కల్పించారు. దేవరపల్లి–సూర్యాపేట జాతీయ రహదారి నిర్మాణానికై చేసిన భూసేకరణలో రైతులకు చెల్లించిన పరిహారం మాదిరిగానే తమకు చెల్లించాలని కోరారు. అలాగే జాతీయ రహదారి నిర్మాణంలో అండర్ పాస్‌లు, సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. రైతులు వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీఓ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మంగీలాల్, గిర్దావర్ సత్యవతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

తల్లాడ: మండలంలోని రామానుజవరం గ్రామంలో శుక్రవారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ మేళాను రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి ప్రారంభించారు. దివ్యాంగులకు 50 శాతం రాయితీపై ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, డీలక్స్ బస్సులలో 50 శాతం రాయితీపై ప్రయాణించవచ్చని ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో కోదూరి సత్యనారాయణ, కార్యదర్శి కటికి శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ శివరాజు, ఆర్టీసీ సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి, సాంసన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సత్తుపల్లి: పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఓర్సు చిట్టెమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. దీంతో ఆ కుటుంబానికి వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉప్పు హనుమంతు, గుంజి వెంకటేశ్వరరావు, వేముల పండు, చల్లారి వెంకటేశ్వరరావు, శ్రీను, కొండ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

వేంసూరు: మండలంలోని చౌడవరం తండాలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు అంగరంగ వైభంగా భక్తుల కన్నుల పండువగా నిర్వహించారు.

పంటలను పరిశీలించిన అధికారులు



కొణిజర్ల: కల్లాల్లో తడిసిన మొక్కజొన్నలను పరిశీలిస్తున్న ఏఓ బాలాజీ

మధిర/ముదిగొండ/ఏన్కూరు/కొణిజర్ల/బోనకల్: అకాలవర్షంతో మండలాల్లో దెబ్బతిన్న పెసర, మొక్కజొన్న, మినుము, మిర్చి పంటలను, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్నలను మధిర, ముదిగొండ, ఏర్కూరు, కొణిజర్ల, బోనకల్ మండలాల వ్యవసాయ అధికారులు శ్రీనివాసరావు, రాధ, నర్సింహారావు, బాలాజీ, ఏ.శరత్‌బాబు లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న పంటను లేపొద్దని, అలా చేయడం వలన కర్ర విరిగి పూర్తిగా పంట నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నీరు నిలువ ఉంటే వెంటనే బయటకు పంపించాలని తెలిపారు. నష్టపోయిన పంట వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదిక పంపించడం జరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాలల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ కృష్ణ, సిందూర్, కమల్ హాసన్, అమృత, మల్లారం గ్రామ సర్పంచ్ ఉపేంద్ర, గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యుడు రామకృష్ణ, కృష్ణారెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రైతులు రాణి, మధు, వీరారెడ్డి, కంచర్ల కోటేశ్వరావు, వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



బోనకల్: మొక్కజొన్నను పరిశీలిస్తున్న రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు



ఏన్కూరు: తడిసిన మిర్చిని పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

చింతకాని: అకాల వర్షానికి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు డిమాండ్ చేశారు. మండలంలోని నర్సింహాపురం, ప్రొద్దుటూరు గ్రామాల్లో వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటలను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈదురు గాలులతో కురిసిన వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని కొండవనమాల, కొత్తకాచారం గ్రామాల్లో నేలకొరిగిన పంటలను సీపీఐ అనుబంధ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావులు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అదేవిధంగా లాలాపురం, తీగలబంజర, సిద్దిక్‌నగర్ గ్రామాలలో పంటలను సీపీఎం అనుబంధ తెలగాణ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. క్యాక్రమాలల్లో పిట్టల రాంబాబు, తాతా బాబు, నెల్లూరి కృష్ణయ్య, చింతల మల్లయ్య, కొనకంచి రామారావు, బొంతు రాంబాబు, చింత నిప్పు చలపతిరావు, సిద్దా, రవి పాల్గొన్నారు.

ఏన్కూరు: మండలంలోని పలు గ్రామాల్లో తడిసిన మిర్చిపంటలను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాగర్లమూడి రంజిత్‌కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు అమరనేని వీరభద్రం, సత్యం, పుల్లయ్య, మంకెన కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: వర్షాలతో దెబ్బతిన్న పంటలను శుక్రవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. రాయన్నపేటలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు నాయక్, అప్పారావు, సురేష్, మురళీ కృష్ణ పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని తల్లాడ, అన్నారుగూడెం, మల్లారం గ్రామాల్లో మొక్కజొన్న పైరును బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు పరిశీలించారు. కార్యక్రమంలో వెంకటరామారావు, చిన్న కృష్ణ, ఆనందరావు, నాగేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

వైరారూరల్: మండలంలోని గొల్లెపాడు, అష్టగుర్తి గ్రామాల్లో మొక్కజొన్న పంటలను శుక్రవారం రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు సందర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం బాధ్యులు అమరనేని వెంకటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాస్, వెంపటి రాజా, చంద్ర వెంకట్రావు, రాజేంద్రప్రసాద్, వెంపటి గోవర్ధన్, నల్లమోతు రాజాబాబు, సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల నివారణకు చర్యలు



లింగన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో పరిశీలిస్తున్న అధికారులు

వైరారూరల్: మండలంలోని లింగన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో పురుగులను నిర్మూలించేందుకు శుక్రవారం విద్యా, వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వరరావు, మండల వైద్యాధికారిని టి.ఉదయలక్ష్మీ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. పురుగులను నివారించేందుకు మందు పిచికారీ చేయించడంతో పాటు పాఠశాల ఆవరణలో, చుట్టుపక్కల ఉన్న చెత్తచెదారాన్ని తొలగించారు. అనంతరం పురుగుల వలన విద్యార్థుల శరీరంపై దద్దులు రావడంతో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పురుగుల నివారణకు వారం రోజుల పాటు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఈ వారం రోజులు మాజీ సర్పంచ్ కొరకొప్పు వెంకటరత్నం ఇంట్లోనే పాఠశాల నిర్వహిస్తామని ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జ్యోత్స్నదేవి, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రామాలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం



రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ముదిగొండ: మండలంలోని వల్లబిలో వైభవంగా రామాలయం పునఃప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా వేదపండితల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి చేతుల మీదుగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం భక్తజన సందోహం మధ్య కనుల విందుగా జరిగింది. ఈ మహోత్సవానికి వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రాధా మనోహర్‌దాస్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, వల్లబి సర్పంచ్ కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యుడు బిక్షం, వడ్డేపూడి రోజాని, రైతు సమితి మండల కన్వీనర్ ప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు వంగూరి అనంతరాములు, ఎన్పీడీసీఎల్ సీజీఎం మోహన్‌రావు పాల్గొన్నారు.



నెత్తిన పరీక్ష ప్యాడ్లు పెట్టుకొని వెళ్తున్న విద్యార్థులు

పరీక్ష ప్యాడ్లే.. గొడుగులు

పరీక్ష ప్యాడ్లే.. వర్షం నుంచి తడవకుండా విద్యార్థులకు గొడుగులాయ్యాయి. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల విద్యాలయంలో ఇంటర్ పరీక్షలు రాసేందుకు విద్యార్థులు శుక్రవారం వస్తుండగా వర్షం కురియడంతో పరీక్ష సమయం మించిపోతుందని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉరుకులు పరుగులతో వస్తుండగా వర్షం జల్లులు పడడంతో పరీక్ష రాయడానికి తీసుకువచ్చిన ప్యాడులను తమ తలపై పెట్టుకొని పరీక్ష కేంద్రానికి పరుగులు తీశారు. – ఏన్కూరు